## నెల్లూరులో నేరాలు తగ్గిస్తా : నగర కొత్త డీఎస్పీ సింధుప్రియ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో నేరాలు తగ్గించే విషయంపై ద్రుష్టి సారిస్తానని నగర డీఎస్పీగా సింధుప్రియ స్పష్టం చేశారు. సోమవారం ఆమె స్థానిక డీఎస్పీ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మట్లాడారు. నెల్లూరులో నా మొదటి పోస్టింగ్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగరం లో చిన్నారుల భద్రత, మహిళా సమస్యలతో పాటు అన్ని రకాల సమస్యలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నగర డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సింధుప్రియకు నగరంలోని పలువురు సీఐలు అభినందనలు తెలిపారు. వారిలో చిన్నబజారు సీఐ కోటేశ్వరరావు, నవాబ్‌పేట్ సీఐ అన్వర్ బాషా, దర్గామిట్ట సీఐ రోశయ్య, వేదాయపాలెం సీఐ శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ సీఐ సాంబశివరావు, నార్త్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సౌత్ ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి, పోలీస్ అధికారుల సంఘం ట్రెజరర్ తురక శ్రీనివాసులు, సీసీ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది సాగర్, మోహన్, పెంచలప్రసాద్, తదితర సిబ్బంది డీఎస్పీకి శుభాకంక్షాలు తెలిపారు.

# సింహపురి సిగలో.. సింధుప్రియ



- నగర డీఎస్పీగా ఫస్ట్ పోస్టింగ్
- చట్టం ప్రకారమే విధి నిర్వహణ సాగిస్తా..
- నగర డీఎస్పీగా బాధ్యతలు స్వీకరణ

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

**ప్రశ్న : మీ కుటుంబ నేపథ్యం ?**
డీఎస్పీ : అమ్మ వనజ, నాన్న లింగారెడ్డి. తమ్ముడు నందకుమార్ రెడ్డి , సాఫ్ట్ వెర్ ఇంజనీర్, భర్త కళ్యాణ్ చక్రవర్తి హైకోర్టు న్యాయవాది.

**ప్రశ్న : మీ విద్యాభ్యాసం ఎక్కడ సాగింది?**
డీఎస్పీ : మొత్తం హైదారాబాద్‌లోనే జరిగింది. మదర్ థెరిస్సా హైస్కూల్లో పది వరకు జరగ్గా, ఇంటర్మీడియట్ నారాయణ జూనియర్ కాలేజీలో సాగింది. సివిల్ ఇంజనీరింగ్ హైదరబాద్ మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజిలో చదివాను.

**ప్రశ్న : పోలీస్ ఉద్యోగంపై ఎందుకు మొగ్గుచూపారు ?**
డీఎస్పీ : 2022 బ్యాచ్‌లో గ్రూపు -1 పరీక్షలకు ప్రిపేర్ అయ్యాను. ఫస్ట్ పోస్టింగ్ నెల్లూరుకు వచ్చింది.

**ప్రశ్న : మీకేమనిపిస్తుంటుంది ?**
డీఎస్పీ : నెల్లూరుకు ఫస్ట్ పోస్టింగ్ రావడం చాలా అనందంగా ఉంది. నెల్లూరులో సైబర్ నేరాలతోపాటు అన్ని రకాల నేరాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తాను. మహిళా సమస్యలపై, చిన్నపిల్లల వేధింపులపై దృష్టి సారిస్తాను.

**ప్రశ్న : మహిళగా పక్షపాతంతో వ్యవహరిస్తారా ! నిజాయితీకి పెద్దపీట వేస్తారా !**
డీఎస్పీ : పక్షపాతం అనేది ఉండదు. నిజమైన నిజాయితీ వైపు మాత్రమే తన విధినిర్వహణ సాగిస్తాం.

**ప్రశ్న : నెల్లూరు రాజకీయాలకు పెట్టింది పేరు, ఈ రాజకీయాలను ఎలా తట్టుకొని విధి నిర్వహణ సాగిస్తారు ?**
డీఎస్పీ : ఏమైనా చట్టం ప్రకరామే విధి నిర్వహణ సాగిస్తాను.





నెల్లూరులో పోస్టింగ్ అంటే ఒక మాధుర్యం. ఈ జిల్లావాసులు ఏ అధికారినైనా అమితంగా అభిమానిస్తారు. ముఖ్యంగా మహిళా అధికారిణిలకు పెద్దపీట వేస్తారు. తేడా వస్తే అదే స్థాయిలో తిరస్కరిస్తారు కూడా.. ఈ జిల్లాలో పని చేసిన అధికారులు, అధికారిణిలు వృత్తిలో రాణించారు. ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించారు కాబట్టి.. వారిని అందలమెక్కించి పూజంచారు. ఏకంగా వారి పేరు మీద ప్రాంతాలు వెలిశాయి. జిల్లా కల్లెక్టర్‌గా విధులు నిర్వహించిన సుజాతరావు ప్రజలు మనస్సులు చూరగొని, అమె పెరు మీద ఏకంగా ప్రజలు సుజాతనగర్ కాలనీ ఏర్పాటు చేసుకొన్నారు. నెల్లూరు జిల్లా వాసులు అందలమెక్కించడమంట ఇలా ఉంటుంది.

ఈ నేపథ్యంలో నెల్లూరు అంటే రాజకీయాల పద్మ వ్యూహం.. ఈ వ్యూహాన్ని ఛేదించాలంటే అన్నిటికి లౌక్యం, క్షసమయస్ఫూర్తి అవసరం ఎంతో ఉపయోగపట్టుతుంది. ఎంప సోషయాలజి విద్యను అభ్యసించి గ్రూప్ 1 పరీక్షలలో డీఎస్పీగా ఎంపికై మొదటి పోస్టింగ్‌తో నెల్లూరుకు విచ్చేసినసింధుప్రియ. సింహపురి ప్రజలకు ప్రియమైన సింధుగా ప్రజల హృదయాల్లో స్థానం ఏర్పాటు చేసుకోవాలి. ఈ సందర్భంగా 'సూర్య' ప్రతినిధితో అమె ముచ్చటించారు. ఆ వివరాలు ఓసారి పరిశీలిద్దాం..

## ప్రజా సమస్యల క్వాలిటీ పరిష్కారం కోసం ఆడిట్


**కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల నాణ్యమైన పరిష్కారం కోసం ఆడిట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. -మిగతా 2లో

## పెద్దారెడ్డి డేగకన్నులో..

### అక్రమ కట్టడం మెడికల్ కాలేజ్




ఆ ఘనుడు కన్ను పడిందంటే ఏ స్థలమైన సొంతం కావాల్సిందే.. ఆ స్థలంలో ఎంత పెద్ద కట్టడమైన కట్టాల్సిందే.. భవనాలు స్వంతం చేసుకొన్న రెడ్డి సంఘం ఘనుడు ఇప్పుడు ఏకంగా మహిళా కాలేజీని నియమించాడు. దానికి ఒకే ఒక కారణం రెడ్డి సంఘం అనే గొడుగు. అధికార పార్టీ అనే రక్షణ కవచం.. చట్టం ఇలాంటి వారికి చుట్టం కావడం కావలి ప్రజలు జీర్ణం చేసుకోలేకున్నారు. ఈ అక్రమాల ఘనుడికి ముకుతాడు ఎవరు వేస్తారో.. వేచి చూస్తే కానీ.. అసలు విషయం బయటపడదు. *వివరాల్లోకి వెళితే..*

## టిడ్కో గృహాల ప్రాంగణాల్లోనే సచివాలయాల ఏర్పాటు

**కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌళిక వసతులను మెరుగు పరుస్తున్నామని, అందులో భాగంగా అన్ని ప్రాంతాల్లోని టిడ్కో గృహాల సముదాయాల ప్రాంగణాలలో సత్వర పౌరసేవల కొరకు ప్రత్యేకంగా ఒక్కో సచివాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగర పాలక సంస్థ కార్యాలయంలోని -మిగతా 2లో

## ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు ?



బ్రాహ్మణక్రాక నుండి చామదుల, కమ్మవారిపాలెం వెళ్లే బ్రిటగుంట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పిరప నాయుడు చెరువు సమీపంలో దర్బర స్థితిలో కొట్టు మిట్టలాడుతుంది.

లోపల పేజీలో

# పెద్దారెడ్డి డేగ కన్నులో.. అక్రమ కట్టడం మెడికల్ కాలేజ్

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణంలో ఒక కుల సంఘ పెద్దగా ఉంటున్న పెద్దారెడ్డి ఆక్రమణ కథనాలు వినబోతే.. చాలా ఉన్నాయి. అసలే ప్రభుత్వ భూమి, అందులో అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు.. ప్రభుత్వ స్థలాలతోనే సరిపెట్టారా, లేక స్మశానాలు, సేవలు, కుల ప్లాట్ ఫాం మీద కూడా సంచులు నింపుకొనే వికృతాలు కూడా పాల్పడ్డాడా.. అనేది కావలి పట్టణం, నియోజకవర్గాల్లో ఎక్కడ పడితే అక్కడ ఒకటే చర్చ.. ఒకటే రచ్చ. అంతేకాకుండా ఈ పెద్దారెడ్డి పాత ఊర్లోనే ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అనే కాలేజీని నిర్వహిస్తున్నారు. అసలు ఈ బహుళ అంతస్తు అక్రమమా.. సక్రమమా.. అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి బహుళ అంతస్తులు కావలిలో ఈ పెద్దారెడ్డి తరపున లేదా వీరి కుటుంబ తరఫున ఎన్ని ఉన్నాయి ? అక్రమ కట్టడాలు జరిగి ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తే, ఉన్నతాధికారులు వీరిపై ఎందుకు మౌనం వహి




స్తున్నారన్నది కావలి పట్టణ మేధావుల్లో మిలియన్ డాలర్ల ప్రశ్న ? ఉన్నతాధికారులకు వీరికి ఏమైనా లోపాయికారి ఒప్పందం ఏమన్నా ఉన్నాయా ! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే.. సామాన్య, పేదవాడు తను నివసించడానికి కొద్ది స్థలంలో పూరిగుడిసె వేసుకుంటే అధికారులు హుటాహుటిన వచ్చి జేసీబీలతో దాన్ని తీయించడం మనం చూస్తుంటాం.. కానీ, ఆర్డీవో దగ్గర నుంచి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ వరకు అధికారులు ప్రేక్షక పాత్ర వహించి చూస్తున్నారే తప్ప.. ఈ అక్రమ కట్టడాలపై, భూకబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదనేది ప్రజలు, ప్రజా సంఘాల్లో ఒక ఆలోచన మొదలైంది. ఒక పక్క కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే అవినీతి రహిత పాలన అందించాలని మాట్లాడుతుంటే.. అధికారులు ఈ భూకబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారా.. ఏది ఏమైనప్పటికీ కలెక్టర్ అయినా ఈ కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే పెద్దారెడ్డి కట్టిన ఈ కాలేజీ అనుమతులు ఉన్నాయా.. లేవా.. అని ఒక్కసారి పర్యవేక్షించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పట్టణంలో ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలు కోరుతున్నాయి.

# ప్రజా సమస్యల క్వాలిటీ పరిష్కారం కోసం ఆడిట్

*(మొదటి పేజీ తరువాయి)*

పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని ఆడిట్ చేయడానికి 19 మంది జిల్లా అధికారులను నియమించామన్నారు. ఈ అధికారులందరూ అందిన అర్జీల పరిష్కారం నాణ్యతగా జరుగుతుందో లేదో ఆడిట్ చేయాలన్నారు. ఆడిట్ చేసిన వాటిలో కొన్నింటిని తన పరిశీలనకు పంపాలని అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

### ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలి : స్టూడెంట్ యూనియన్

జిల్లాలో పలు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించడం లేదని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని స్టూడెంట్ యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల తరచుగా ప్రైవేటు బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని, ప్రైవేటు బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. నిబంధనలు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

### మైపాడు బీచ్‌లో పర్యాటకులకు వసతి సౌకర్యాలు కల్పించాలి

ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్రతీరానికి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, వీరికి తగిన భద్రత, మౌలిక వసతులు కల్పించాలని ఇందుకూరుపేట మండల బీజేపీ నేతలు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సూదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులు సముద్రంలో అలల తాకిడికి గురై ఒడ్డుకు రాలేక ప్రాణాలు కోల్పోతున్నారని, వెంటనే ఇక్కడ భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసిన తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేదని, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వెంటనే గస్తీని ముమ్మరం చేయాలని వారు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు.

### ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 405 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 405 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 163, పోలీస్ శాఖకు 73,మున్సిపల్‌శాఖకు సంబంధించి 50, సర్వేకు 18, పంచాయతీరాజ్‌శాఖకు 31, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, పీడీ నాగరాజ కుమారి, డ్వామా పిడి గంగా భవాని, డిఎంహెచ్వో సుజాత, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఇ విజయన్ పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల ప్రాంగణాల్లోనే
# సచివాలయాల ఏర్పాటు

*(మొదటి పేజీ తరువాయి)*

కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో హైమాక్స్ విద్యుత్ దీపాలతో పరిసరాలన్నీ రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేశామని అన్ని ప్రాంగణాల్లో ప్రత్యేక శానిటేషన్ సిబ్బంది తో జంగిల్ క్లియరెన్స్, పిచ్చి మొక్కలను తొలగించామని తెలిపారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేసి ప్రాంగణంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సచివాలయాల వారీగా లబ్ధిదారులు గృహాలలో చేరేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గృహ సముదాయాల్లో నూతనంగా చేరిన పెన్షన్ లబ్దిదారులను ప్రాంగణంలోని



సచివాలయానికే అనుసంధానం చేసి, ఇంటి వద్దనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా పర్యవేక్షించనున్నామని కమిషనర్ తెలిపారు. విభాగాల వారీగా రెవెన్యూ 1, ఇంజనీరింగ్ 8, హౌసింగ్ 25, పబ్లిక్ హెల్త్ 2, టౌన్ ప్లానింగ్ 7, మొత్తం 43 ఫిర్యాదులను అందుకున్నారు. అదేవిధంగా నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అదనపు అంతస్తులు, ఇతర కట్టుబడులను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, అనధికార నిర్మాణాలను పిల్లర్ల దశలోనే గుర్తించి తొలగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు ?

**దుర్భర స్థితిలో బ్రాహ్మణక్రాక - బ్రిటగుంట రోడ్డు**




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణక్రాక నుండి చామదుల, కమ్మవారిపాలెం వెళ్లే బ్రిటగుంట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పిరప నాయుడు చెరువు సమీపంలో దర్భర స్థితిలో కొట్టుమిట్టలాడుతుంది. రోడ్డు పనులు నాశిరకంగా చేపట్టడంతో చిన్నపాటి వర్షానికి రోడ్డు కోసుకోపోతుంది. రోడ్డు మొత్తం కంకర లేచి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై నిత్యం ఆర్టీసీ బస్సులతోపాటు వందలాది వాహనాలు వెళుతూ ఉంటాయి. ఈ రోడ్డు వద్దకు వచ్చేసరికి వాహన చోదకులు భయం భయంగా వెళ్లాల్సి వస్తుంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తుందోనని హడలిపోతున్నారు. ఆర్అండ్‌బి అధికారులకు ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ రోడ్డు వద్ద రెండు, మూడుసార్లు ద్విచక్ర వాహనాలు ఢీకొని పలువురికి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఏదైనా ప్రాణనష్టం జరిగితే కానీ అధికారులు స్పందించరా.. అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ఈ రోడ్డుకి మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల పరిశీలన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జున రావు సోమవారం వెంకటాచలం మండలం కసుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెంకటాచలం సచివాలయం, కనుపూరు సచివాలయం ప్రాంతంలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలియజేశారు. కసుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీనగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సీనియర్ వైసీపీ నాయకులు నాగిశెట్టి పెంచలయ్య ఆధ్వర్యంలో సోమవారం పలువురు కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా సేవలందిస్తామని వారు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# సీపీఎం మహాసభల ఎర్ర జెండా ఆవిష్కరణ

**నెల్లూరు కల్చరల్, మెజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా సింహపురి ప్రజలు అందరూ భాగస్వాములై మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని కోటమిట్ట షాదీ మంజిల్ సెంటర్లో ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఐదు దళాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి మహాసభల ప్రాధాన్యతను వివరించారు. ఫిబ్రవరి 3వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి జరుగు మహాప్రదర్శన విఆర్సీ సెంటర్లో జరుగు బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, నగర కమిటీ సభ్యులు షేక్ రషీద్, షేక్ హుమయన్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమంలో సింహపురి ప్రత్యేక పాత్ర ఉన్న ప్రాంతంగా నిలిచినదని అన్నారు. దళితులు గిరిజనులు మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భంలో వారికి అండగా కమ్యూనిస్టులుగా సిపిఎం పార్టీ నిలబడ్డారని అన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజల సమస్యలపై




నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు సిపిఎం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజా ఉద్యమాల రథసారథిగా నిలిచిన సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు 46 సంవత్సరాల తర్వాత నెల్లూరులో జరుగుతున్నాయని ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో వేలాదిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల పోరాటాలు, భూ పోరాటాలు, రైతు, కార్మిక పోరాటాలు నిర్వహించి అనేకమంది ప్రజలకు సిపిఎం అండగా నిలబడినదని అన్నారు. ఫిబ్రవరి మూడో తేదీ భారీ సంఖ్యలో వీఆర్సీ గ్రౌండ్స్‌కు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్, బీపీ నరసింహ, మూలం ప్రసాద్, షేక్ జాఫర్, శాఖా కార్యదర్శులు మట్టిపాటి శ్రీనివాసులు, అశోక్, ఎస్. అంకయ్య, స్థానిక నాయకులు పి.విజయమ్మ, షేక్ ఇస్మాయిల్, షేక్ ఫయాజ్, లోకేష్, మహిళా సంఘం నాయకులు టి.శివకుమారి, షేక్ షాహిన్, రెహనుమా, చంద్రమ్మ, మేరి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలి : ఎస్ఐ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జలదంకి ఎస్ఐ లతీ ఫున్నీసా తెలిపారు. ఈనెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం జలదంకి మండలం టిడిపి కన్వీనర్ మధు మోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లతీ ఫున్నీసా మాట్లాడుతూ.. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండీషన్లో ఉండకపోవడం, అతి వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ప్రతి ఏటా నమోదయ్యే మరణాల్లో 40శాతం రోడ్డు ప్రమాదాలేనన్నారు. వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంతో మంది జీవితాలు ప్రమాదంలో పడుతుండగా వాటిలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలు నివారణ కొరకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కలిగా ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రభుత్వ సూచనలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజూ ఉదయం సంతోషంగా ఇంటి నుండి బయటకు వచ్చిన వ్యక్తి, వారి విధులు ముగించుకుని సాయంత్రం తిరిగి అదే సంతోషంతో సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. సంపాదన పరుడూ ఒక రహదారి ప్రమాదంలో మరణించినట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రహదారి నియమాలపై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు. రోడ్లు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహన యజమానులు, వాహన డ్రైవర్లు, ప్రజలు. విద్యార్థులకు రహదారి భద్రత, రోడ్ సేఫ్టీ తదితర విషయాలపై వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో, నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు హరిబాబు, సుబ్బారావు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావిజ్ఞప్తులకు చట్టబద్ధతతో పరిష్కారచర్యలు : ఆర్డీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా విజ్ఞప్తుల పరిష్కారవేదిక సందర్భంగా ప్రజలు ఇచ్చే అర్జీల్లోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఉంటుందని ఆత్మకూరు ఆర్డీవో బి.పావని పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలనుండి అర్జీలు స్వీకరించి ఆయా సమస్యలగురించి వారి వద్ద వివరాలు అడిగి తెసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ.. ప్రజావిజ్ఞప్తులసరిష్కారవేదికర



సందర్భంగా ఇచ్చే అర్జీలకు చట్టబద్ధత ఉంటుందని, అన్నింటిని ప్రత్యేకంగా నమోదు చేసుకుంటామని, ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. రికార్డుల ఆధారంగా, స్వయంగా పరిశీలనల ద్వారా ఆయా సమస్యలను పరిష్కరిస్తామని పావని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహశిల్దారు వి.సుధీర్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన కంబాల నరసమ్మ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు రమణమ్మ, నరసయ్యలు సోమవారం ఫర్నిచర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన మూడు ఆఫీస్ టేబుల్స్, మూడు ఎస్ టైప్ కుర్చీలను వితరణ చేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు, పండ్లు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. పాఠశాల యాజమాన్యం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గాజులపల్లి సుబ్బారెడ్డి, షేక్ ఖాదరాబాషా, ఉపాధ్యాయినీలు ఆదిలక్ష్మిదేవి. ప్రశాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పొందినఅధ్యాపకురాలికి అభినందనలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పని చేస్తున్న కప్పల పుష్పమ్మ సావిత్రిబాయిపూలే జాతీయ ప్రతిభా అవార్డు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి సోమవారం తెలిపారు. ఆదివారం గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిర ఆడిటోరియంలో ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాకులు డాక్టర్ పి.నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పుష్పమ్మ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకొన్నారన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో తల్లీకొడుకుకు తీవ్ర గాయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి గ్రామ సమీపంలో 167–బీజీ జాతీయ రహదారిపై మోటార్ బైక్ అదుపుతప్పి తల్లీకొడుకుకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. దాసరిపల్లి గ్రామానికి చెందిన పాముల అరుణ తన కుమారుడితో కలిసి మోటార్ బైక్ ఉదయగిరికి వస స్తోంది. ఈ తరుణంలో గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఓ మలుపు వద్ద బైక్ అదుపుతప్పి బోల్తాపడడంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వస్తున్న అప్పసముద్రం ఆరోగ్య కార్యకర్త ఎండీ మన్సూర్‌అలీ, ఎం.ఎలెపి సురేషబాబులు వారిని గమనించి ప్రథమ చికిత్స చేసి ధైర్యం చెప్పారు. అనంతరం మెరుగైన వైద్యం, సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## ఉప్పలపాడు హైవే వద్ద ప్రమాదం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం ఉప్పలపాడు హైవే వద్ద సోమవారం ఉదయం రెండు వాహనాలు ఢీకొన్నాయి. పడమటి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన కత్తి పెంచలయ్య మారుతి వాహనంలో ఆత్మ కూరుకు వెళుతుండగా పెంచలకోన నుండి బద్వేల్ కు వెళుతున్న మరో వాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో మారుతి వాహనం పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. సంఘటనలో కత్తి పెంచలయ్య తలకు గాయం అయింది. ఢీకొట్టిన వాహన డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. 108 వాహనంలో కత్తి పెంచలయ్యను ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలానికి వెళ్లిన సోమశిల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దశరథ రామయ్య క్షేత్రస్థాయి పరిశీలనలు సాగించారు. సమగ్ర విచారణ చేపట్టారు.

# కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీ మంత్రికి లేదు

## - బాధితులు, టీడీపీ శ్రేణులు




**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు రోగులతో క్రిక్కిరిసే కావలి ఏరియా వైద్యశాలలోకి మారణా యుధాలతో వచ్చి బైక్ నింపుతులను చేస్తూ తమపై దాడి చేయబోతే ఆత్మరక్షణ కోసం అడ్డు కోవడం తప్పు అని బోగోలు మండల ఏనుగుల పంచాయతీ కోళ్లదిన్నె గ్రామ బాధితులు సోమ వారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ప్రశ్నిం చారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ.. గ్రామంలో వైసీపీ నాయకులు టిడిపి ఫ్లెక్సీకి అడ్డుగా వైసిపి పక్షులు ఏర్పాటు చేయ దలిచారని దాన్ని వారించినందుకు గ్రామంలో మాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. గాయపడిన మేము చికిత్స పొందడం కోసం కావలి ఏరియా వైద్యశాలకు రావడంతో వైసిపి వారు కత్తులు, కొడవలతో మాపైకి దాడికి రావడం జరిగిందని, మా ప్రాణాలను రక్షించుకో వడం వారిని అడ్డుకునే క్రమంలో ఘర్షణ జరిగిం దని వారు తెలిపారు. పెద్ద ఎత్తున రోగులు ఉండే ప్రభుత్వ వైద్యశాలలో మరణ ఆయుధాలతో ప్రవేశించి దాడికి పాల్పడం ఎంతవరకు అని తెలి పారు. అధికారం కోల్పోయిన వైసీపీ నేతల దౌర్జన్యం తగ్గలేదని ఇంకా తమ హవా సాగాల నిడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతం లోనూ మా గ్రామంలోని టీడీపీ నాయకులపై దాడులు చేయడం జరిగిందని, తిరిగి మాపైన కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 2019-24 మధ్యకాలంలో ప్రశ్నించిన ఫ్లెక్సీలు కట్టిన చిన్న కార్యక్రమం చేపట్టిన కేసులు నమోదు చేశారని వేధించారని వాపోయారు. వైసీపీ నేతలు సాంస్కృతి అని విమర్శించారు. టీడీపీ నేతలపై వైసీపీ నేతల దాడి చేసి నేపాన్ని టీడీపీ వారిపై నెట్టడానికి ప్రయత్నించడం దుర్మార్గమని వారు అన్నారు. ఆ గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి వైసిపి నేతల నుండి మాకు రక్షణ కల్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి లేదని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా రాష్ట్రం ముందుకు నడుస్తుందని తెలిపారు. కావాలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారని తెలిపారు. చంద్రబాబు విజ్ఞత కలిగిన నాయకుడని శాంతిభద్రతల విషయంలో రాజీ పడని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నియోజక వర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రశాంత కావలి నియోజకవర్గంలో చిచ్చు రేపు వద్దని మీ అరాచకాలను సాగనివ్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్లదిన్నె గ్రామం బాధితులు కావలి టీడీపీ పట్టణ అధ్యక్షులు గుర్తుకొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజకుమార్, దావులూరు దేవకుమార్, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి సుధీర్, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి విజయ్, పైడి శ్రీహర్ష, ప్రసన్న, తిరువీధి ప్రసాద్, వల్లూరు వెంకట కిరణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ ఎయిడెడ్ స్కూల్స్ వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరచండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన అన్ ఎయి డెడ్ స్కూల్స్ పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో అందు బాటులోకి తీసుకురావాలని నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ కే.సంజయ్ కుమార్ సోమవారం వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విద్యాహక్కు చట్ట ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం ఆమోదిం చిన ఫీజు, మౌలిక సదుపాయాలు ఉపాధ్యాయుల జీతం వారి అర్హతలు కూడిన ఫారం వన్ గవర్న మెంట్ వెబ్సైట్లో ఉంచేలా పాఠశాల విద్య శాఖ ముఖ్య కార్యదర్శి కమిషనర్‌కు హైకోర్టు స్పష్టం చేసిన ఇంకా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచకపోవ డాన్ని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మెప్మా అధి కారి, డిఇఓ దృష్టికి, తీసుకువచ్చారు. గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ వివరాలు వెబ్సైట్లో ఉంచాలని జీవో నెంబర్ 1, జీవో నెంబర్ 75 సూచించినా, విద్యశాఖ అధికారులు ఇంకా నమోదు చేయా లేదని వీటిని పరిష్కారానికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ గుంటూరు వెంటనే జోక్యం చేసుకొని పూర్తి వివరాలు రాబోయే విద్యా సంవత్సరానికి ఉపయోగపడేలా, విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసాయివ్వాలని సంజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పరిరక్షణ వేదిక ఉపాధ్యక్షులు అడ్వకేట్ పి.సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ సురేష్, అడ్వకేట్ సుధీర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి దండయాత్ర



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో దోమలు విపరీతంగా పెరిగిపోవ డంతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దోమలను అరికట్టేందుకు దండయాత్ర ప్రారం భించారు. కార్పొరేషన్ పరిధిలో ఇటీవల కాలంగా ఎక్కడ చూసినా దోమలు.. దోమల సమస్యలతో నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో కాలువల్లో ఎన్నో నెలలుగా ఆయిల్ బాల్స్ వేయకపోవడం ఫ్యాగింగ్ చేయకపోవడంతో నగరంలో విపరీ తంగా దోమల బెడద పెరిగిపోయింది. మాగుంట లేఔట్ లాంటి ప్రాంతాల నుంచి స్లమ్ ప్రాంతాల వరకు ఎక్కడ చూసినా దోమలు విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితి. దోమల సమస్యలతో కనీసం నగర ప్రజలకు కంటిమీద కునుకు కూడా కరువైంది. ఇక మహిళలు, చిన్నారుల పరిస్థితి దయనీయంగా ఉంది. స్థానిక ప్రజలు ఆల్ అవుట్, గుడ్ నైట్, వివిధ కాయల్స్‌కు నగర ప్రజలు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. దోమల సమస్యను తగ్గించేందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రధానంగా దృష్టి సారించి కార్పొరేషన్ అధికారులతో మంగళవారం ఉదయం 11 గంటలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన దోమల సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో చర్చించి పలు సూచనలు జారీ చేయనున్నారు.

## కళాశాల ఖ్యాతిని పెంచేందుకు కృషి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ఖ్యాతిని రాష్ట్ర దేశ, ప్రపంచస్థాయికి చాటిచెప్పేందుకు అధ్యాప కులు కృషి చేయాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ పీఠాధిపతి చెరుకూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టీ.గోపికృష్ణతో కలిసి కళాశాలలోని వివిధ విభాగాలు, పరీక్షా కేంద్రం, వసతులను తనిఖీ చేశారు. పుట్ట గొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించి అక్కడ అధ్యాపకులు, విద్యార్థులు చేపట్టిన విధివిధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికై భారత వ్యవసాయ పరిశోధన మండలి అనేక విద్యావిషయక పాఠ్యాంశాలను రూపొందిస్తుందన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాల న్నారు. అధ్యాపకులు సైతం చొరవ తీసుకుని కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీస కొచ్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు రమ, దుర్గాప్రసాద్, కిషన్దేజ్, రమేష్ బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమసముద్రంలో పశు ఆరోగ్య శిబిరం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం అనుమ సముద్రం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం సోమవారం మండల పశువైద్యాధికారి షేక్ తహ అన్సారి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హజరతమ్మ, పాల్గొన్నారు. అనంతరం వైద్య అధికారి మాట్లాడుతూ.. ఈ శిబిరంలో 93 పాడి పశువులకు, గొర్రెలకు, మేకలకు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. అలాగే పశువులకు నట్టల నివారణ గర్భధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్, శేషారెడ్డి, మసూద్, శ్రీకాంత్, ఎస్దాని, మల్లికార్జున, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నగర పాలక సంస్థ కార్మికుడి

## కుటుంబానికి మేయర్ భరోసా



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలోని చెత్త సేకరణ వాహనం డ్రైవర్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన చెరుకూరు సుబ్రహ్మణ్యం పార్థీవదేహానికి నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు సోమవారం నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ.. నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన కార్మీ కుడు చెరుకూరు సుబ్రహ్మణ్యం అకాల మరణం బాధాకరం అని తెలియ జేశారు. సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని నగరపాలక సంస్థ నుండి సుబ్రహ్మణ్యంకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉల్లాస్‌పై దృష్టి సారించండి : ఏపీఎం సీహెచ్ రోజ్ మేరీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నెల్లూరు రూరల్‌లోని 36 సెంటర్లు ద్వారా 363 మంది నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని ఏపీఎం సీహెచ్‌రోజ్ మేరీ కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఉల్లాస్ సంబంధించిన పుస్తకాలను వాలంటరీ టీచర్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్, అడల్ట్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ పి.రాజశేఖర్, వెలుగు ఏపీఎం రోజ్ మేరీ మాట్లాడుతూ.. 6 నెలల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సోమవారం నుంచే ఆయా ఉల్లాస్ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లో మహిళల్ని అక్షరాస్యులుగా చేయాలన్నారు. ఆ తర్వాత గ్రామాల్లో అందరికీ ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం, సెల్ ఫోన్ వినియోగం, పరిసరాల




పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం, ఇరుగు పొరుగు, ఆచార వ్యవహారాలు, పిల్లల పెంపకం, ఎన్నికల నిర్వహణ తీరు, చట్టాలపై అవగాహన, టోల్‌ఫ్రీ నంబర్ల ఉపయోగం, గడియారంలో సమయం చూడటం, టైం చూడటం, క్యాలిక్యులేటర్ వినియోగం, సంక్షిప్త సందేశాలు పంపడం, ఈ-మెయిల్, సామాజిక మాధ్యమాల వాడకం, బ్యాంకు లావాదేవీలు, యూపీఐ చెల్లింపులు, వివిధ యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించేలా బోధనా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు ఎం. రమణయ్య, షైక్ నజీర్, వి.వెంకటరత్నం, ఎం.మంజుల, శ్రీలత, సునీత, శేషమ్మ, అకౌంటెంట్ బాలజ్యోతి, వీఓఏలు పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ బలరామ 12వ రథయాత్ర



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇస్కాన్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో నెల్లూరులో జరుగు 12వ రథయాత్ర వివరాలు సోమవారం ఉదయం నెల్లూరు ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్ దేవాలయం నందు విలేకరుల సమావేశంలో రథయాత్ర వివరాలు తెలియజేశారు. ఫిబ్రవరి ఒకటో తారీకు మధ్యాహ్నం 2:30గంటలకు మూలాపేటలోని అలంకార్ సెంటర్ సమీపాన శ్రీ హనుమాన్ స్వామి విగ్రహం నుండి బయలుదేరి బారకాసు, పెద్ద బజారు, చిన్నబజార్ ములుమూడి బస్టాండ్, సంతపేట, ఏసీ బొమ్మ, గాంధీ బొమ్మ, విఆర్సి, కూరగాయల మార్కెట్, ఆర్టీసీ దగ్గర సర్వోదయ కాలేజీ గ్రౌండ్స్‌లో ముగింపు కార్యక్రమం రాత్రి 7 గంటలకు జరుగునని వారు తెలిపారు. మనకు ఎంతో దూరంలో ఉన్న పూరీక్షేత్రంలో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే శ్రీకృష్ణ బలరామ రథయాత్ర మన నెల్లూరు పట్టణంలో 12వసారి వైభవంగా జరుగుచున్నదని తెలిపారు. తాటిపర్తి లోని నిత్యం పూజలు అందుకునే శ్రీ కృష్ణ బలరామ మూలవర్లనే రథం మీద దర్శించుకొని సేవించుకునే మహాత్భాగ్యం ఉంచడం అయినదని తెలియజేశారు. దేశాన్ని నలుమూలల నుండి వైష్ణవ భక్తులు వచ్చి రథయాత్ర సమయంలో అందరిని ఆనందోత్సవంలో ముంచెత్తే నృత్యములతో హరి నామ సంకీర్తనతో విదేశీ భక్తులతో ఉత్సాహభరిత భజన కీర్తనలు జరుగును అని తెలిపినారు.రథయాత్ర ప్రారంభం ముగింపు సమయాలలో భక్తులందరికీ అతిథులకు విందు భోజన ప్రసాదాలు, శ్రీ కృష్ణ బలరాములకు 56 వంటకాల నివేదన జరుగునునని తెలిపారు. రథం ముందర మంగళ వాయిద్యాలు రంగవల్లులు, పండరి చెక్కభజనలు, కోలాటాలు, వేషధారణలు మరెన్నో బృందాల నడుమ "ప్రతి ఒక్కరూ స్వయంగా రథం లాగే అవకాశం" ముగింపులో ప్రతి ఒక్కరూ శ్రీ జగన్నాథుని నేతి దీప హారతి సమర్పించుకునే భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కేవలం రథంపై దర్శన భాగ్యంతోనే మన అన్ని ఇహపర కోరికలను తీర్చే శ్రీ కృష్ణ బలరాముల కులమత భేదాలు లేకుండా యావత్ జీవకోటిని అనుగ్రహించడానికి మన పట్టణ పురవీధులలో రథారూఢులై వేంచేస్తున్నారు అని, రథయాత్రలో ముగింపు కార్యక్రమంలో భక్తులందరికీ విందు భోజన ప్రసాదాలు అందజేస్తారని, రథం ఆవరణములో పాదయాత్ర మార్గమంతా ప్రసాదం ప్యాకెట్ల వితరణ జరుగునని తెలియజేశారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీకృష్ణ బలరాముల దర్శనం చేసుకుని తరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవీఎస్ గిరికృష్ణా రెడ్డి, కొట్టే రామమూర్తి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ప్రారంభమైన ఉచిత పశు వైద్య శిబిరం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం, పల్లవోలు, కంపసముద్రం పంచయితీలలో సోమవారం పసువర్ధనా శాఖ ఏడి గురుజయంతి ఉచిత శిబిరాన్ని ప్రారంభించి దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులు అనుకూలించక పశువులు రోగాల బారినపడి మృత్యువాత పడటంతో రైతు ఆర్థికంగా చితికి పోతున్నారు. రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. పశువులు దూడలు సన్న జీవాలకు నట్టల నివారణ మందులను ఉచితంగా ఇటీవల బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని, పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. గొర్రెలు మేకలకు బొబ్బ వ్యాధి నివారణకు టీకాలు ఉచితంగా అందిస్తామని



పేర్కొన్నారు. పశువులు, గొర్రెలు, మేకలకు సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. పశువుల యజమానులు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే మండలంలో పశు వైద్య శిబిరాలు ఈనెల 31వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాయపాలెంలో పశు ఆరోగ్య శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పశువైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ పరిధి లింగాయి పాలెం గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సంఘం నాయకులు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువులు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించే ప్రక్రియను కొత్తపల్లి చేతులమీరుగా పశు వైద్య శాఖ అధికారులు చేపట్టారు. పశు వైద్యాధికారి డాక్టర్ శివతేజరెడ్డి ఈ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి అధికార పార్టీ నాయకులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పశు వైద్యశాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈనెల ఆఖరి వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి గ్రామ ఎన్టీఆర్ కాలనీవాసులు సర్దార్ భార్య సమీరా అనారోగ్యంతో ఉన్నందున నెల్లూరులోనే నారాయణ వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బా రాయుడు నారాయణ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్న సర్దార్ భార్య సమీరాను పరామర్శించి నేనున్నాను అనే ధైర్యాన్ని వాళ్ళ కుటుంబంలో నింపారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతే కాకుండా డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.

# దివ్యాంగుల, వయోవృద్ధులకు ఉపకరణాల కోసం క్యాంపు : ఎంపీడీఓ




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఉపకరణాల అందజేయ నిమిత్తం కేంద్ర ప్రభుత్వ సంస్థ, సంయుక్త ప్రాంతీయ కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు ఈ క్యాంపు నందు వికలాంగులు 31మంది వయోవృద్ధులు 21మంది హాజరయ్యారని, హాజరైన వారిని పరీక్షించి మూడు చక్రాల బండ్లు 07, వినికిడి యంత్రాలు 15, వీల్ చైర్లు 15, బ్యాటరీ మూడు చక్రాలు సైకిళ్లు 5 ఇతరములు 10 మందికి అందజేస్తామని క్యాంపు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పునరావాస అధికారి ప్రవీణ్‌కుమార్, టెక్నీషియన్ స్తుతిలిక మిశ్రా, స్పెషల్ ఎడ్యుకేటర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను నిర్లక్ష్యం చేయకుండా

# సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రంగస్థల, జానపద, పండిరిభజనల, తోలుబొమ్మలాటల, వీధిబాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకారుల సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీబస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపుకార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మికకేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకు దెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింతామణినాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టిచుకొనకుండా పెడచెవిన పెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరుచేయాలన్నా జిల్లాపౌరసంబంధాలశాఖకు దరఖాస్తులు చేసే అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తింపు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకొనకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనలకోసం వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాలయాలు, ధార్మికసంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తామూ ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి ఆనం



బాల్యమిత్రుడిని పరామర్శిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి



చికిత్సపొందుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న మంత్రి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రదేవాదాయశాకామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం పలువురిని పరామర్శించారు. అపోలోహాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న పలువురిని పరామర్శించారు. కలువాయిమండలం పర్లకొండ ప్రముఖుడు బుజ్జిబాబు, అనంతసాగరం మండలం మంచాలపల్లి నాయకుడు రాజారెడ్డి, రాపూరు మండల ప్రముఖుడు ఎల్‌ఐసి తిరుపాల్‌రెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ రవీంద్రారెడ్డిలు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మంత్రి రామనారాయణరెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బాల్యమిత్రుడు కొండా సత్యనారాయణ స్వల్పగాయాలతో లక్ష్మీపురంలోని తమ స్వగృహంలో చికిత్స పొందుతుండగా మంత్రి రామనారాయణరెడ్డి అక్కడకు వెళ్ళి ఆయనను పరామర్శించారు.

# తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టలేదా.!

## మాజీ మంత్రి కాకాణికి టీడీపీ మత్స్యకార సంఘం సూటి ప్రశ్న



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో తమపై అనవసరంగా దాడులు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి జైళ్ళలో పెట్టలేదా అంటూ ఈ విషయాన్ని మీరు మరచిపోయినారా అని తెలుగుదేశం పార్టీ మత్స్యకార సంఘం నాయకులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎల్లంగారి ఎల్లయ్య రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని నిర్వాసిత గ్రామమైన సివిఆర్ రామలింగాపురంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లంగారి రమణయ్య నివాసం నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో అక్రమ కేసులు ఎదుర్కొన్న బాధితులు ఎల్లం గారి ఏడుకొండలు, భక్తాని బాబు తో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎలాంటి వారో మాపై పెట్టిన కేసులు సాక్ష్యంగా చెప్పుకోవచ్చు అన్నారు. కూటమి అధికారంలోకి రావాలని దేవుళ్ళకు మొక్కుకొని మొక్కులు తీర్చుకుంటే మాపై విమర్శలు చేస్తారా అంటూ బాధితుడు ఎల్లం గారి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి వివాదమును రాజకీయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. సివిఆర్ రామలింగాపురంలో జరిగిన వాస్తవాలు తెలుసుకోవాలని మాజీ మంత్రికి సూచన చేశారు. తమ నాయకుడు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కక్షలు, కార్పన్యాలు, దాడులకు దూరంగా ఉంటారని అది మా సాంప్రదాయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లాగా దాడులు తాము చేయమని బాధితుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి ప్రకటన నేడే..

## ● నలుగురు పోటీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి సోమవారం జిల్లా కార్యాలయం నందు నామినేషన్ వేశారు. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్ బీ.శ్రీనివాసులు మొగరాళ్ల సురేష్‌లు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికలఅధికారులు వల్లూరు జయప్రకాష్ గోపీ నాద్‌లకు సర్పించారు. మంగళవారం నూతన అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. వీరిలో ఎవరిని వారోస్తుందో వేసి చూడాలి మరీ..

# ఆత్మకూరు ప్రాంతంలో కోట్లవ్యయపు ఎత్తిపో(యిన)తల పథకాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో దశాబ్దాల తరబడి కోట్ల రూపాయల ప్రభుత్వనిధులు వ్యయం చేసి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు వాటి ఆనవాళ్ళు కూడా లేకుండా నిరుపయోగం కాగా వాటిని పునరుద్ధరించాలని పలువురు రైతులు కోరినా ప్రయోజనం లేకపోయింది. సాగునీటి వనరులను పెంచాలని, భూగర్భ జలాలమట్టం గణనీయంగా పెంచాలని, వర్షాధారపు సాగునీటి వనరులున్న గ్రామాల రైతులకు సాగునీరందించాలని భావించిన ప్రభుత్వం గతంలో ఇరిగేషన్ అబివృద్ధి కార్పోరేషన్ (ఐడిసి) ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కోట్లాది రూపాయల వ్యయంతో గతంలో ఆత్మకూరు ప్రాంతంలోని పలు గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేశారు. భూమిఅబివృద్ధి పథకం ద్వారా కూడా నిధులు వ్యయం చేశారు. కానీ క్రమీణా నిర్వహణా లోపంతో ఆపథకాలు మరుగునపడిపోయాయి. లక్షలు వ్యయం చేసిన ఈ పథకాల లక్ష్యం గొప్పదే అయినా నీరుగారిపోయింది. మూడేళ్ళుగా పుష్కలంగా వర్షాలు కురిసి సాగునీటి కొరత లేకుండా రైతులు పంటలు సాగుచేసుకుంటుండగా గత ఏడెమినిది సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్తితి ఏర్పడడం, పైతట్టు ప్రాంతాల నుండి సోమశిల జలాశయంకు మాత్రం కొంతమేరకు నీరు రప్పించడం, ఆపరిధిలోని రైతులు మాత్రం కష్టంగా ఒక పంట పండిరచుకోవడం తెల్సిందే. గత ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంతోపాటు గతంలో ఏర్పాటు

### పునరుద్ధరణ యోచనేలేని ప్రభుత్వాలు

చేసిన ఎత్తిపోతల పథకాలను కూడా పునరుద్ధరిస్తామని ప్రకటించగా అందరూ ఆశపడినా ప్రభుత్వం మళ్ళీ వాటి గురించి పట్టించుకోలేదు. గతంలో ఐడిసి ద్వారా ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యామ్‌లు, ఊటచెరువులు నిర్మించారు. ఆత్మకూరు ప్రాంతంలో నారంపేట వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు ల్యాండ్‌సీలింగ్ ద్వారా దాదాపు 175 ఎకరాల భూమిని సిజెఎఫ&ఎస్‌గా ప్రభుత్వం ద్వారా చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు పంపిణీ చేశారు. 1994లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఎత్తిపోతల పథకం కోసం 14.4లక్షల రూపాయలు మంజూరు చేసి ఏర్పాటు చేయించారు. కొంతకాలానికి ఆపథకం నిరుపయోం కావగం, బగ్గేరు గట్టున నిర్మించిన మోటర్‌షెడ్ శిధిలం కావడం, మోటర్లు పూర్తిఆ చెడిపోవడం, కొంతకాలానికి అప్పటి ఎమ్మెల్యే బల్లినేని కృష్ణయ్యనాయుడు నారంపేట ఎత్తిపోతల పథకం, పొలాలను పరిశీలించి స్వంత నిధులతో కొన్ని బావులు త్రవ్వించడంతోపాటు ప్రభుత్వం ద్వారా 20బావులు త్రవ్వించి అందరికీ ఆయిల్ ఇంజన్లు సమకూర్చినా అవికూడా కొంతకాలానికి మరుగునపడిపోయాయి. కాగా ఏడాదిన్నర క్రితం ఆపొలాలను పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు సేకరించి రైతులకు పరిహారం చెల్లించి అక్కడ శంఖుస్థాపన గావించారు. ఇక ఈఎత్తిపోతల పథకం పునరుద్ధరించాల్సిన అవసరం లేకుండా పోయింది. బల్లినేని కృష్ణయ్యనాయుడు మండలంలోని మురుగుళ్ళలో కూడా ఎత్తపోతల పథకాన్ని స్వంత నిధులతో పునరుద్ధరించగా కొంతకాలానికి నిరుపయోగమైంది. మండలంలోని వెంకట్రావుపల్లిలో 1971లో 50మందికి, 1990లో 32మందికి 5లక్షల రూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా భూమిఅభివృద్ధి పథకం ద్వారా 80వేల రూపాయలిచ్చారు. కానీ ఈపథకం కూడా వినియోగంలో లేదు. 1987లో వెన్నవాడలో కుంపుడుబావుల పథకం 4లక్షల రూపాయలతో మంజూరైంది. అదీ నిరుపయోగమైంది. 1999లో అప్పారావుపాళెంలో 18లక్షలరూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా బోర్లు,ఫిల్టరుపాయింట్లు వేసి మామిడి మొక్కలు నాటించగా నాలుగైదేళ్ళకే కనుమరుగయ్యాయి. ఈవిధంగా నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని, నీరు-చెట్టు అని సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన గత ప్రభుత్వం వద్ద ఈపథకాలను పునరుద్ధరించాలని కోరినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదనతో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వమైనా ఆయా పథకాలను పరిశీలించి ఏమాత్రం అవకాశాలున్నచోట పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జిల్లాలో లక్షకు పైగా నాటు కోళ్లు వైరస్ తగిలి మృతి

## అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో లక్షకు పైగా నాటు కోళ్లు వైరస్ తగిలి మృతి చెందాయి. వైరస్ నివారణ కొరకు అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని బీజేపీ నమామి గంగా రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పశుసంవర్ధక శాఖ పరిపాలనాధికారి భవానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది జనవరిలో ఇదే విధంగా వైరస్ లోకి కోళ్లు మృతి చెందడం జరిగింది. ఈ సంవత్సరం అదేవిధంగా వైరస్‌లోకి కోళ్లు మృతి చెందుతూ ఉంటే లేబులలో పరీక్షలు జరిపి సరైనటువంటి వ్యాక్సిన్ కోళ్ల పెంపకం దారులకు అందించడంలో తీవ్రమైన జాప్యం జరిగింది. ఇటువంటి నిర్లక్ష్యం వలన జీవవైవిధ్య సమ తుల్యం దెబ్బతింటుంది. బలవర్ధకమైన నాటు కోడిగుడ్డు వినియోగదారులకు దొరకని పరిస్థితి ఏర్పడింది. కోళ్ల ఫారాలలో పెంచే కోళ్లు దీర్ఘకాలం తినడం వలన మనుషుల హార్మోన్లపై ప్రభావం పడుతూ చిన్నపిల్లలు త్వరగా మెచ్యూరిటీ త్వరగా ముసలి తన లక్షణాలు రావడం జరుగుతుంది. నాటు కోళ్లు పెంపకం కోళ్లు పందెం కోళ్ళు యొక్క ఉనికిని కాపాడేందుకు లేబులలో పరీక్షలు జరిపి అవసరమైన వైద్య సేవలు అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, నీలి శెట్టి లక్ష్మణరావు, అల్లూరు నాగేంద్ర సింగ్, కంచర్ల నారాయణ యాదవ్, కల్లు భాస్కర్, పైడిమైని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టనష్టాలపై క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు దృష్టి పెట్టండి



**నెల్లూరు రూరల్‌లో 77వేల సభ్యత్వాలపై ప్రశంస**
**డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించండి**
**క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే**

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కార్యకర్తల కష్టనష్టాలపై క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్థానిక డివిజన్‌లలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వాలు చేయించడంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ లతోపాటు టిడిపి నేతలు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేశారని వారి పనితీరుపై ప్రశంసలు గుప్పించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేసి అభివృద్ధికి మరింత దోహదపడాలన్నారు. నెల్లూరు నగరంలో దోమల బెడద అధికంగా ఉందని దీనిపై స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని అనంతరం దోమల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల్లో క్లస్టర్ ఇంచార్జిలు పనిచేయాలని సూచించారు.

# వైసీపీ కార్యకర్తలతో ఎమ్మెల్సీ భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 52వ డివిజన్ వైసీపీ సీనియర్ నాయకులు మహబూబ్ బాష ఆధ్వర్యంలో 5వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు షబ్బీర్, రహీమ్, కాలెమ్మ, మున్నా భారీ సంఖ్యలో కార్యకర్తలు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పని చేస్తామని తెలిపారు. పార్టీలో అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.

**ఆత్మకూరుకు ఈదపానైనా..**

# నామినేటెడ్‌పదవులు దక్కేనా

- చివరిజాబితా నెలాఖరున
- ఆతృతగా ఆశావహులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం నీనెలాఖరులో తుదివిడత నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆశావహులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇక్కడ ఆశావహులు అధికంగానే కన్పిస్తుండేవారు కాగా ఇప్పటికి మూడువిడతలుగా ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీచేసినా ఇప్పటివరకు ఆత్మకూరు నియోజకవర్గంలో ఒక్కరికికూడా పదవీప్రాప్తం కలుగలేదు. ఈనెలాఖరుకు తుదిజాబితా అన్న ప్రచారం జరుగుతుండడంతో అందరిలో మళ్ళీ ఆశలు రేకెత్తాయి. కొందరైతే తమవంతుగా ప్రయత్నాల్లో కూడా ఉన్నారని తెలుస్తోంది. గతంలో నామినేటెడ్‌పోస్టులు భర్తీఅవుతాయని అందరూ భావిస్తుండేవారు. విజయవాడలో వరదలు రావడంతో వాయిదాపడ్డాయని చెబుతుండేవారు. ఎప్పుడెప్పుడు విజయవాడలో సాధారణపరిస్థితి ఏర్పడుతుందా, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయా అని నాయకులు ఆతృతగా ఎదురుచూస్తుండేవారు. రెండునెలలనుండి నామినేటెడ్ పదవులు భర్తీకాగా ఆత్మకూరు ప్రాంతానికి ఏమీ రాలేదు.

# రెడ్ బుక్ పేరిట రాక్షస పాలన

**టీడీపీ నాయకులు దాడిలో గాయాల పాలైన ఎంపీటీసీని పరామర్శ : మాజీ మంత్రి కాకాణి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం వాళ్ల దాడిలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తుకూరు మండల బిట్-2 ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లును మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిత్యం దాడులు, విధ్వంసాలు ప్రజలని అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తూ, విధ్వంస పాలనకి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పేరిట రాక్షస పాలన జరిగేటువంటి పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మీద దాడులు చేయడం, వాళ్ల ఆస్తులు ధ్వంసం చేయడం, వాళ్ల భూములను ఆక్రమించడం, ప్రశ్నించినటువంటి వారి మీద దౌర్జన్యం చేయడం, అరాచకాలను అడ్డుకున్న వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ తీరు చూస్తుంటే, మేము దాడులు చేస్తాం, మేము విధ్వంసపాలన కొనసాగిస్తాం, ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడతాం అన్నట్లుగా పాలన సాగిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ముత్తుకూరు బిట్-2 ఎంపిటీసి వెంకటేశ్వర్లు మీద హత్యా ప్రయత్నం జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకుడు, ఎంపిటీసి గా గెలుపొందినటువంటి వ్యక్తి, ప్రజాప్రతినిధిగా అక్కడ ఉన్నటువంటి ప్రజలకి అవసరాలు తీర్చేటువంటి వ్యక్తి, అటువంటి వ్యక్తి మీద ఈరోజు దాడిచేయడం అనేటువంటిది దారుణమన్నారు. దాడిలో వెంకటేశ్వర్లుకు తల మీద నాలుగు కుట్లు పడ్డాయని తీవ్రమైనటువంటి రక్తస్రావం జరిగిందని, తొంటె విరిగిపోయి ఈరోజు డాక్టర్లు దానికి సర్జరీ చేయాలని చెప్పారు. నిన్న సాయంకాలం దాడి జరిగితే ఉదయం వచ్చి పోలీసులు విచారించారే తప్ప, ఇంతవరకు నిందితుడ్ని అదుపులోకి తీసుకోలేదని పేర్కొన్నారు. వారి పరిస్థితి చూస్తే నామమాత్రపు కేసులు పెట్టి, వదిలివేస్తారా! అనే అనుమానం ఉందని వివరించారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం చెప్తే అది చేస్తున్నారే తప్ప చట్టబద్ధంగా వ్యవహరించడం లేదని వివరించారు. తాను జిల్లా ఎస్పీకి చెప్పేది, ఇదే పంథా కొనసాగితే, జిల్లాలో రెడ్‌బుక్ పేరిట రాక్షస పాలన గనుక కొనసాగితే, గ్రామాల్లో శాంతిభద్రతలకు ఆటంకం కలుగుతాయని పేర్కొన్నారు. అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్టుగా చేస్తూ, విర్రవీగితే ఈరోజు మీరు పాపాలకు పాల్పడితే, ఆ పాపాలు శాపాల్లాగా మీకు వెంటాడుతాయని హెచ్చరించారు. మరలా ఈ రాష్ట్రంలో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా, సార్వత్రికఎన్నికల కౌంటింగ్ ట్రెండింగ్ చూసిన తర్వాత ఈ రాష్ట్రంలో కూడా కూటమి నేతలు ఉండేటువంటి పరిస్థితులు కూడా ఉండవు, ఎక్కడ వాళ్ళు అక్కడ పరారు అవుతారని హెచ్చరించారు. అధికారులు ఉండి ఉద్యోగం చేయాల్సినటువంటి వాళ్లు కాబట్టి అధికారులు ఎవరైనా సరే ఈరోజు మీరు నిష్పక్షపాతంగా వ్యవహరించండి తప్ప పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే, భవిష్యత్తులో మీరు అనేక రకాలైనటువంటి ఇబ్బందులు పడాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏడు నెలల్లోనే ఈరోజు అన్ని వర్గాల ప్రజలు, రైతుల దగ్గర నుంచి, మహిళల దగ్గర నుంచి, ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేశామా !, ఈ ప్రభుత్వాన్ని ఎందుకు గద్దెని ఎక్కించామా! ఎందుకు ఈ విధంగా బ్రతుకులను బుగ్గిచేసుకున్నామా! అనేటువంటి బాధ ప్రజల్లో ఉందని చెప్పారు. ఖచ్చితంగా ఈసారి, 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీని, కూటమిని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అన్యాయాలు, అక్రమాలు జరిగినా పోలీసు అధికారులు సరియైన కేసులు పెట్టకుండా, ఉదాసీనంగా వ్యవహరించినటువంటి కేసులను మరలా విచారణ జరిపించి, నిందితులను శిక్షించడంతో పాటు బాధ్యులైనటువంటి వ్యక్తులను, సహకరించిన అధికారులను విడిచిపెట్టేది ఉండదని చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనటువంటి నేపథ్యంలో తప్పనిసరిగా ప్రైవేట్ కేసులు వేసి, చట్టం ప్రకారం న్యాయ పోరాటం చేస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవ్వరూ కూడా భయపడాల్సినటువంటి అవసరం లేదు దాడులు జరుగుతున్నాయి, కేసులు పెడుతున్నారు మీకు అండగా నిలిచి, మీకోసం పోరాడేందుకు మీ వెంట నిలబడేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. జగనన్న మరలా ముఖ్యమంత్రిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు, మంచి భవిష్యత్తు ముందుంది ఎవరూ అధైర్యపడవద్దన్నారు. కూటమి నేతలు చేసే ఆరాచకాలకు రేపు తిరిగి భారీ మూల్యం చెల్లించుకోవల్సినటువంటి పరిస్థితి తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి, వాళ్ళకి సహకరిస్తున్న అధికారులకి ఏర్పడుతుందని వివరించారు.

# పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

● కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిలు చెల్లించని వారి కనెక్షన్లను వెంటనే తొలగించాలని వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టిడ్కో, హౌసింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పదివేల రూపాయల కన్నా ఎక్కువ బకాయి ఉన్నవారి నుంచి బాకీల వసూళ్ల కోసం సచివాలయ అడ్మిన్ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. బకాయి చెల్లించని గృహాలకు కనెక్షన్ తొలగించాలని, వ్యాపార సంస్థలు అయితే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు. నీటి యాజమాన్యంపై అవగాహన కోసం కార్యదర్శులను సంగం మండలం మహ్మదాపురంలోని స్టోరేజ్ ట్యాంక్ వద్దకు తీసుకెళ్లి తాగునీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షంగా చూపించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధిదీపాలు, పార్కుల నిర్వహణ, డివైడర్లపై పచ్చదనం తదితర అంశాలపై సచివాలయ పరిధిలోని ప్రాంతాలను క్రమం తప్పకుండా కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా తగిన చర్యలు ప్రతి ఒక్క కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాలలో జంగల్ క్లియరెన్స్ చేయడానికి సిబ్బందిని, వాహనాలను ఏర్పాటు చేసుకొని త్వరితగతిన పనులను పూర్తి చేసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. రోడ్ల మరమ్మతుల పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తూ పెండింగ్లో ఉన్న ఇతర పనులు కూడా పూర్తయ్యేలా విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్లపై ఉన్న గుంతలు, గోతులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలను కూడా సిద్ధం చేయించాలని కమిషనర్ సూచించారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, ప్రజాపార్కులు పరిశుభ్రంగా ఉండేలా అనునిత్యం చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీల్లో నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత కార్యదర్శి పై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా సచివాలయం పరిధిలోని రోడ్లపై ఉన్న స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం నిబంధనల మేరకు ఉండేలా సరిచూసుకోవాలని అవసరమైన పెయింటింగ్, మార్కింగ్, విద్యుత్ దీపాలు ఉండేలా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పీడ్ బ్రేకర్లు అవసరం లేని చోట వాటిని తొలగించేలా చర్యలు కూడా తీసుకోవాలన్నారు. తాగునీటి పైప్ లైన్, డ్రైన్ కాలువలకు కలవకుండా విడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కార్యదర్శులకు సూచించారు. టిడ్కో గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. గృహ సముదాయాల ప్రాంగణంలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి



స్థానికులు అందరికీ అన్ని రకాల సేవలను అందుబాటులోకి తేనున్నామని పేర్కొన్నారు. గృహ సముదాయాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, పోలీస్ అవుట్ పోస్టు ఇతర మౌలిక వసతులను కల్పించి, పెన్షన్ దారుల గృహాలకు నేరుగా లబ్ధిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్లో ఉన్న గృహాల నిర్మాణాలలో ఆప్షన్ 3 పూర్తి చేసి వారంలోపు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా పనులను వేగవంతం చేయాలని, బేస్మెంట్ పనులు, రూఫ్ లెవెల్ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో ఎస్ఈ మహేష్, ఈఈలు, డీఈలు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈలు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.


సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిబిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


## నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఎరువుల దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నెల్లూరు సాయిల్ కన్జర్వేషన్ ఏడీఏ శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు ఎరువుల, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఆంజనేయ లనాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని క్రయ, విక్రయ రిజిస్టర్లను పరిశీలించడంతోపాటు గోదాముల్లో ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలన్నారు. రైతు తప్పనిసరిగా తాము కొనుగోలు చేసిన వాటికి బిల్లు తీసు కోవాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, మల్లికార్జున, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించండి



- కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లో సమయపాలన పాటించాలని కమిషనర్ సూర్యతేజ నిర్వాహకులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 19వ డివిజన్ శ్రీహరి నగర్, ముత్యాల పాలెం, రామలింగాపురం ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు. రామలింగాపురం అన్న క్యాంటీన్‌ను సందర్శించి అల్పాహారం నాణ్యత, రుచి పరిశీలించిన అనంతరం ప్రజలకు కమిషనర్ స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వాహకులతో కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క క్యాంటీన్‌లో మూడు షిఫ్ట్‌లకు గాను ఏడు మంది సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన మేరకు సిబ్బందిని వెంటనే నియమించుకుని విధులు కేటాయించాలని ఆదేశించారు. మూడు పూటలా క్యాంటీన్ మొత్తాన్ని శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణం లోనే ప్రజలకు ఆహారాన్ని వడ్డించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ చెందిన ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల స్థలాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు, జంగల్ క్లియరెన్స్ వంటి పనులను నిరంతరం డివిజన్ పరిధిలో చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ముత్యాల పాలెం ప్రాంతంలో సీసీ రోడ్డు ఎక్స్టెన్షన్ కొరకు నిర్మాణ అంచనాలను సిద్ధం చేయమని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలి దశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా, వ్యవహరించినందుకు, ఆదేశించిన పనులను నిర్వహించనందుకు స్థానిక డివిజన్ పరిధిలోని ఫిట్టర్, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధి మదన్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్ల, ఈఈ శేషగిరి రావు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెం.117 ఉపసంహరణపై అభిప్రాయ సేకరణ

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : జీవో నెంబర్ 117 ఉపసంహరణపై పాఠశాల సముదాయ పునర్వ్యవస్థీకరణ, మోడల్ ప్రైమరీ స్కూల్స్‌పై అభిప్రాయ సేకరణను మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు అధ్యక్షతన



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జీవో నెంబర్ 117 పునర్వ్యవస్థీకరణపై అభిప్రాయ సేకరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 117 ఉపసంహరణపై ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మండలంలోని మొత్తం ఎనిమిది పాఠశాల సముదాయాలను 4పాఠశాల సముదాయాలుగా ఏర్పాటు చేసి కొన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా, హై స్కూల్స్ గా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.